# పనిదొంగ! ★

రచన:
చతుర్వేదుల మురళీకృష్ణ

ఇదొక వింత ప్రకృతి భావోల్బణంవలన కలిగిన మానసిక పరిణామం. తన బుర్రలో ఉత్పత్తయిన ముడిసరుకుతో సంతృప్తిపడలేక పోతున్నాడు. అప్పుతెచ్చుకున్న భావాల్ని ఆకలింపుచేసుకోలేక సతమతమయిపోతున్నాడు.

సత్తెయ్యాషావుకారు ఇంతడబ్బు ఎందుకు సంపాదించాలి? నేను లేకపోతే సత్తెయ్యాలేడు. ఆయన షాపులోకూర్చుని డబ్బు సంపాదిస్తున్నాడు. నేనూ కడుపులో నీళ్లు కదలకుండా కూర్చుంటాను. నాకుమాత్రం డబ్బు ఎందుకు రాదో చూస్తాను. చంద్రయ్యా ఆలోచన గిరగిర తిరిగిపోతోంది.

అందులో నిన్నటిదాక గుమాస్తాల యూనియన్ వార్షికఉత్సవాలు జరిగె! ఆ ఉపన్యాసాలు ఇంకా చెవులలో గింగురుమంటూనే వున్నాయి. తాను ఉన్నట్టుండి పెరిగి పెద్దవాడయిపోయాడు. బ్రహ్మాండంగా సంతోషపడిపోతున్నాడు. తన గొప్పతనానికి తానే ఆశ్చర్యపడిపోతున్నాడు. కళ్లెగరేస్తున్నాడు. పెదిమలు తడబడుతున్నాయి. ఒళ్ళు పెంచుకుంటున్నాడు.

భర్తను చూస్తుంటే కనకానికి గాభరా వేస్తోంది. ఏదో మాట్లాడదామన్నట్లు కొంచెం ముందుకువచ్చి నిలబడింది. చంద్రయ్యా పక్కున పెద్దపెట్టున నవ్వాడు.

ఏమిటి అన్నట్లు కళ్లు కదిపింది.

కనకం ఇంకా నీకు తెలీదు ... నన్ను ఇన్నాళ్ళబట్టి సత్తెయ్యా దుకాణంలో ఒక గుమాస్తా అనుకుంటున్నావు .... అంతేగా!.... ఇంకా పెద్దగా నవ్వటం మొదలుపెట్టాడు.

కనకానికి ఏమీ అర్థంకాలేదు.

'నిజం చెప్పు....నువ్వు నిజంగా అదేగా అనుకుంటోంది .... ఆ!....' ఎంతో గర్వంగా చూశాడు.

'భయపడుతున్నావా!' అవును భయపడాల్సిందేలే! నన్నుచూసి భయపడాల్సిందేలే!— నువ్వొక్కత్తివేమిటి! ఈ షావుకార్లందరు ఈ ఊళ్ళో షావుకార్లందరూను. ఇంకా నవ్వుతున్నాడు.

కనకానికి కాళ్ళూచేతులూ ఆడటంలేదు. అందులో తన పెత్తండ్రికొడుకును మొన్న మొన్ననే పిచ్చిఆసుపత్రినుంచి కూడా తీసుకు వచ్చారు. ఆ దృశ్యం ఇంకా కళ్లలోంచి పోనేలేదు. ఒళ్ళు జలతరించిపోతోంది. కొంప మీదికి ఏమొచ్చిపడిందో అని దడదడలాడిపోతోంది.

భార్యమొహంచూస్తుంటే, చంద్రయ్యా ఆలోచన ఒక్కసారిగా మలుపుతిరిగింది. ఏమిటి యిట్లా వుంది. దయ్యామేమన్నా పట్టిందా అనుకున్నాడు ఆక్షణంలో.

ఒకర్నిచూసి ఒకరు విపరీతంగా భయపడిపోతున్నారు.

'ఏమిటి అట్లావున్నావు అన్నది గద్గదికంగా.

'నువ్వేమిటి ఇద్దైపోతున్నావు' చంద్రయ్యా ఆశ్చర్యపడ్డాడు. అబ్బ అంటూ పెద్దగా నిట్టూర్చింది.

గాభరాపడ్డట్టున్నావు నేనెవరో నీకు ఇంకా అర్థంకాలేదు. ఈ ఊళ్ళో వ్యాపారాని కంతా మూలస్తంభాన్ని. నేను లేకపోనే ఈ దుకాణాలు లేవు, ఈ వ్యాపారంలేదు. ఈ షావుకార్లు లేరు తెలిసిందా !

'ఏమయితేనేం సత్తెయ్యా దుకాణంలో గుమాస్తావేగా నీకు జీతం యెక్కువేమన్నా చేశారా మరి !

చంద్రయ్యా అహం బాగా దెబ్బతిన్నది. హుంకరించాడు. చరచర కోటు తగిలించుకొని టోపీపెట్టుకున్నాడు. ఒక్క అంగలో వీధిలోకి వెళ్లిపోయాడు.

సత్తెయ్యాకు యివ్వాళ నమస్కారంపెట్టలేదు. షావుకారుకు చెర్రుమంది. చంద్రయ్యా వాలకం చూసేటప్పటికే ఏదో మార్పు వచ్చిందని యిట్టే గ్రహించాడు.

ఇంత ఆలస్యంగా వచ్చావే అన్నాడు సత్తెయ్యా.

'నాజీతం ఎప్పుడు పెంచుతావు' అని సమాధానానికి బదులు ఇంకో ప్రశ్నవేశాడు చంద్రయ్యా.

సత్తెయ్యా మెదలకండా వూరుకున్నాడు.

మా జీతాలు పెంచుతేకాని పనికి రాము అంటూ బలవంతంగా ఇద్దరు గుమస్తాలను లాగి షాపుముందు నిలబడ్డాడు చంద్రయ్యా. మాటలు అటూ ఇటూ ధారాళంగా సాగిపోయినాయి. ఘర్షణ యెక్కువయిపోతోంది. చివరకు పదిమంది పోగవటం జరిగింది. నలుగురూ సర్దిచెప్పారు. రూల్సుప్రకారం చంద్రయ్యాకు రావలసిన డబ్బుయిచ్చేసి పనిలోంచి విరమించుకోమని చెప్పటానికి సత్తెయ్యా సిద్ధపడ్డాడు. నౌకరీలోంచి తీసెయ్యటానికి అధికారంలేదని వాదించటం మొదలుపెట్టాడు చంద్రయ్యా. డబ్బు తీసుకోవటానికి నిరాకరించాడు. పదిమందిని పోగుచేసి సత్తెయ్యా షాపుముందర అరవటం మొదలుపెట్టాడు. ఏంచేసినా ప్రయోజనం లేకపోయింది. పెద్దపెట్టున స్ట్రయిక్‌చెయ్యటానికి పురమాయిస్తున్నాడు. ఐతే మొదట్లో ఉన్నంత ఉత్సాహం గుమాస్తాలు చూపించలేకపోతున్నారు.

ఇస్తానన్న డబ్బు తీసుకోలేదు. చంద్రయ్యాకు చాలా కష్టంగావుంది. కిటకిటలాడిపోతున్నాడు. అక్కడా యిక్కడా డబ్బు తీసుకుని కాలక్షేపంచేస్తున్నాడు. సరిపోవటంలేదు. వాళ్ళూ వీళ్ళూ సలహా యిచ్చారు. సత్తెయ్యా డబ్బుయిస్తానన్నాడుగా తీసుకోరాదా అని చంద్రయ్యాకు అభిమానం అడ్డంవచ్చింది.

ఇంట్లో కనకం పోరు యెక్కువయింది. ఎన్నాళ్ళు యిట్లా అని ఒకమూల భార్యకు సమాధానం చెప్పాలి. ఊళ్ళో సర్దుకోవాలి చంద్రయ్యాకు రానురాను బాగా కష్టమయిపోతోంది.

గుమస్తాల యూనియన్‌వాళ్ళు పట్టుపట్టి కోర్టులో కేసుపెట్టారు సత్తెయ్యామీద, ఎన్నాళ్లకు కేసు తేలదు. చీటికిమాటికి కోర్టుకు వెళ్లటమే కనిపిస్తోందిగాని ప్రయోజనం ఏమీ కనబడకపోయె! రోజురోజుకు చంద్రయ్యా చిక్కిశల్యమయిపోతున్నాడు ఎటూ తోచటంలేదు.

నేను చెపితే విన్నావూ ఆ షావుకారుతో ఎందుకు తగాదా! ఎంత పోట్లాడితేమాత్రం మనం షావుకార్లవుతామా! ఇప్పుడు చూడండి కనకం కళ్లనీళ్ళుపెట్టుకుంది.

ఈకేసు తేలేటంతవరకు ఇంకెక్కడైనా పనిచేద్దామని తిరగటం మొదలుపెట్టేడు. చంద్రయ్యా అంటే చాలు మాకు అక్కర్లేమలె అని మెదరకండా వూరుకుంటున్నారు. అప్పుల వాళ్లువచ్చి కంఠంమీద కూర్చున్నారు,

చంద్రయ్యా మనస్సులో అంతర్ఘర్షణ ప్రారంభమయింది. అసలు తానెవరు! సత్యయ్యా ఎవరు! ఇద్దరికీ ఎందుకు ఘర్షణ ప్రారంభమయింది! రకరకాలుగా ఆలోచించుకోవటం మొదలుపెట్టాడు. ఎంత సేపటికీ సమాధానం దొరకటంలేదు.

రోజులు గడుస్తున్నకొద్దీ పాతసమస్యలతో పాటు కొత్తవికూడా ఎదురు అవుతున్నాయి.

ఆరోగ్యం కూడా సరిగా వుండటంలేదు. పిల్లల ఆరోగ్యం కూడా పూర్తిగాచెడిపోయింది. పూర్తిగా అలసిపోయాడు. మనస్సు విఫలమయిపోతోంది.

పిచ్చివాడులాగా బజార్లో తిరుగుతూంటే ఒక స్నేహితుడుపిలిచి, నీకేసు తీర్పువచ్చింది తెలుసుకున్నావా అన్నాడు.

చంద్రయ్యా చప్పున ఉలిక్కిపడ్డాడు. ఆదుర్దాగా ఏమిటి అని ప్రశ్నించాడు.

'నిన్ను నౌకరీలోనుంచి తీసెయ్యటం సమంజసమే అని నువ్వుకనక తిరిగి హామీయిస్తే, సక్రమంగా విధులు నిర్వర్తిస్తానని, నౌకరీలోకి తీసుకోవాలసిందని. సత్తెయ్యా ఏదో చేసివుంటాడు' అని స్నేహితుడు గొణిగాడు.

చంద్రయ్యా పూర్తిగా క్రుంగిపోయాడు. హృదయచలనం ఆగిపోయి నట్లనిపించింది. పేలవంగా చూస్తూ నిలబడిపోయాడు.

గుమస్తాల ఊరేగింపులు కళ్లల్లోకి వచ్చి కూర్చున్నాయి, పెద్ద పెద్ద అరుపులు చెవుల్లో గింగురుమంటున్నాయి, చంద్రయ్యా బుర్ర గిర్రునతిరిగి పోతుంది. తనకళ్లల్లో సత్తెయ్యా మెదిలాడు అగుమస్తాలందరు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నారు, తాను అదుకాణంలో ఇప్పుడు లేడు. వ్యాపారం ఏమీ స్తంభించిపోలేదు. అన్ని మామూలుగానే జరిగిపోతున్నాయి, సత్తెయ్యా! నేనునేనే! ఎవరిపనివారు చేసుకోవాల్సిందే!

నేనెవర్ని! నేనెవర్ని! అనిచాలాసెపు తర్కించుకున్నాడు.

నువ్వు గుమస్తావి! నువ్వు సత్తెయ్యా దుకాణంలో గుమస్తాని అని అంతర్వాణి బదులుచెప్పింది.

★


---

# ప్రకటన


చిత్రగుప్తలో ప్రకటింపబడునట్టి కథలు, గేయాలు వీట్లలో వచ్చు పేర్లు, సంభవములన్నియు కేవలం కల్పితములే. ఎవరికి సంబంధించినవికావు.

గునగునలు, ట్రంక్‌టెలిఫోన్ శీర్షికలలో ప్రకటింపబడు విషయములు, వాటి బాధ్యత అంతయు విలేఖరులవే కాని సంపాదకునకేమాత్రము సంబంధములేదు. విలేఖరులలో కొందరు తప్పుడు చిరునామాలను, తప్పుడు పేర్లను వ్రాస్తున్నారు. ఇది చాలా నీచము, నింద్యముకూడ. రుజువుపరచగలవారే విషయములను పంపవలెను.

—సంపాదకుడు.



# మీరు కోరినవన్నియు సమకూడును



నమ్మకాన్ని విడవకండి! మీకార్యములన్నియు సమకూడును!! ఆశలన్నియు నెరవేరును!!! సూర్యచంద్రగ్రహణములలో పరిశుద్ధము చేయబడినది. ఈ మాంత్రిక ఉంగరమును ధరించినచో మీరు ప్రేమించిన ఏ స్త్రీ యయినను ఎంతదూరంలో ఉన్నదయినను, మీ పాదాక్రాంతమై మీరు చెప్పినటుల చేయుటకు సిద్ధపడుదురు. అన్ని అడ్డంకులను, విరోధములను జయించి మీరు ప్రేమించినవారినే పెండ్లిచేసుకొనవచ్చును. వ్యవహారములు, వర్తకము, చేతిపనులు, పరీక్ష మున్నగువానిలో విజయమును పొందవచ్చును. చెడ్డగ్రహములవలన యేర్పడునట్టి దుష్ఫలితములు మారి అదృష్టదేవతానుగ్రహమునకు పాత్రులు కాగలరు. దీర్ఘాయువు, ఎనలేని అయిశ్వర్యము, శాంతి సమాధానములతో జీవింపగలరు.



| | |
|---|---|
| మాంత్రిక ఉంగరము ఖరీదు | 1—15—0 |
| స్పెషల్ ఉంగరము | 3— 0—0 |
| స్పెషల్‌శక్తిని పొందినది | 3—15—0 |

విద్యుద్వేగములో ఫలితమిచ్చునది. ఫలితములేనిచో ఉంగరము ఖరీదు వాపస్. (తపాలఖర్చు వేరు)

**RAJ JYOTISHI Pt. DEV DUTT SHASTRI TANTRIK, (C.G.M.) JULLUNDUR CITY, E. PUNJAB.**